18వ వసంతంలోకి
సూర్య
అన్నమయ్య
ఆదివారం 23 మార్చి 2025 : పేజీలు 8

# 6 నుంచి శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

## 1న రామాలయంలో కోయిలార్వార్ తిరుమంజనం



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానాలకు అనుసంధానంగా ఉన్న రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాద్రి ఏకశిలానగరంగా బాసిల్లుతున్న కోదండ రామాలయంలో శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 5 వ తేదీ నుంచి ధ్వజారోహణంతో ప్రారంభమై 15వ తేదీ వరకు వైభవోపేతంగా టీటీడీ పర్యవేక్షణలో నిర్వహించబడుతున్నాయి. ఇప్పటికే బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తుల వసతి సౌకర్యాలను ఒక ప్లాన్ ప్రకారం టీటీడీ నిర్వహిస్తోంది. ఏప్రిల్ 1వ తేదీ పర్యవేక్షకులు ఆలయంలో కోయిలార్వార్ తిరుమంజన సేవలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 5వ తేదీ అంకురార్పణ, ద్వజారోహణంతో ఆలయ అర్చకులు బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామనవమి, పోతన జయంతి ఉత్సవాలను టీటీడీ ఆడంబరంగా నిర్వహిస్తోంది. ప్రతిరోజు బ్రహ్మోత్సవాల కాలంలో వాహన సేవలు ఉండనున్నట్లు టిటిడి తెలిపింది. బ్రహ్మోత్సవాల కాలంలో వాహన సేవలు ఈ విధంగా ఉన్నాయి. 6వ తేదీ మొదటిరోజు ఉదయం ద్వాజావరోహణం రాత్రి శేష వాహనంపై శ్రీరామచంద్రుడు భక్తులకు పురవీధుల్లో దర్శనమిస్తాడు. 7వ తేదీ రెండవ రోజు ఉదయం వేణుగానాలంకారము, రాత్రి హంస వాహనంపై జగదభిరాముడు భక్తులకు దర్శన భాగ్యం. 8వ తేదీ మూడవరోజు ఉదయం వటపత్ర సాయి అలంకారం, రాత్రి సింహ వాహనం. 9వ తేదీ నాలుగవ రోజు ఉదయం నవనీత కృష్ణ అలంకారము రాత్రి హనుమంత వాహనం. 10వ తేదీ ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారం, రాత్రి గరుడ సేవ, 11 వ తేదీ ఆరవ రోజు ఉదయం శివ ధనుర్బాణాలంకారం, రాత్రి అత్యంత కోలాహలంగా అఖిల జన వాహిని సమూహంతో వేడుకగా భక్తిశ్రద్ధలతో సీతారామ పరిణయం (కళ్యాణం), రాత్రి గజ వాహనం, 12వ తేదీ ఏడవ రోజు రథోత్సవం, 13వ తేదీ 8వ రోజు ఉదయం కాలీయ మర్దన అలంకారం, రాత్రి అశ్వ వాహనం, 14వ తేదీ 9వ రోజు ఉదయం స్వామివారి చక్ర తీర్థ స్నానం, రాత్రి ధ్వజావరోహణం, 15వ తేదీ పదవరోజు సాయంత్రం స్వామి అమ్మవార్ల పుష్పయాగంతో బ్రహ్మోత్సవాలు పూర్తవుతాయని కావున శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలకు యావన్మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అర్చకులు స్వామి వారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా టీటీడీ కోరింది.

# ఆల్విన్ కర్మాగారం అభివృద్ధి జరిగేనా..



ఆల్విన్ కర్మాగారం ముఖచిత్రం (ఫైల్ ఫోటో)

- వందల ఎకరాలు ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యం.
- మూత పడి నేటికీ 20 సంవత్సరాలు
- ఎంపీగా రెండుసార్లు గెలిచిన నియోజకవర్గం చేసింది ఏమీ లేదు
- ఢిల్లీ స్థాయిలో పరిచయాలు ఉన్న నాయకులు ఉన్నప్పటికీ అభివృద్ధిలో మండలం సున్న
- ఆల్విన్ కర్మాగారం పునర్వైభవం వచ్చేనా.?
- గెలిచే నాయకులు స్వలాభం కోసమే .. ప్రజా సమస్యలు పట్టవు.

**నందలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజకీయాలను చక్రం తిప్పగల నాయకులు రాజంపేట నియోజకవర్గం లోని నందలూరు మండలంలోని ఉన్నారు. నందలూరు మండలంలో భౌగోళికంగా అన్నివసతులు ఉన్నప్పటికీ మండల అభివృద్ధిపై ఏనాడు తమ వంతు కృషిచేసిన దాఖలాలు లేవు. 1984లో ఒకటి ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు ఈ ఫ్యాక్టరీని ప్రారంభించారు. సుమారుగా 800 మంది ప్రత్యక్ష, సుమారు 600 మంది పరోక్షంగా ఇందులో పనులు చేసేవారు. నందలూరులో కల్పించిన ఆల్విన్ కర్మాగారం నేడు నిర్మానుషంగా ఉన్నది. వందల ఎకరాల ప్రభుత్వ స్థలం లో ఏర్పాటు చేసిన ఈ కర్మాగారం కు గతంలో సుమారుగా 500 పైగా ఉద్యోగుల నివాస స్థలాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కర్మాగారం ఏర్పాటు కోసం గతంలో చాలామంది స్థలాలు కూడా దానం చేయడం జరిగింది అటువంటి కర్మాగారాన్ని నేడు నిర్మానుషంగా మారడానికి కారకులు ఎవరు..? రాజకీయ నాయకులు గెలిచిన తర్వాత యువతకు ఉపాధి కల్పిస్తామంటూ కళ్ళ బొల్లి మాటలతో అధికారం వచ్చిన తర్వాత చేతులెత్తేసే ధోరణిలో ప్రవర్తిస్తూ ఉండడం షరా మాములుగా మారింది. డీల్లి స్థాయిలో శాసించగల నాయకులు మన రాజంపేట

మొండి గోడలతో దర్శనమిస్తున్న ప్రస్తుత కర్మాగారం






# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**- రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణం విశ్వభారతి ప్రైమరీ స్కూల్ ఎస్ఎన్ఎస్ రైస్‌మిల్ నందు శనివారం విశ్వ భారతి ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్కూల్ యాజమాన్యం సుగవాసి మురళి ఆహ్వానం మేరకు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం వారు ఘన స్వాగతంతో స్టేజ్ పైకి ఆహ్వానం పలికినారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ మసాపేటలో విశ్వభారతి స్కూల్ యాజ మాన్యం అతీ తక్కువ ఫీజులు తీసుకుంటు పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అందిస్తున్న విశ్వభారతి స్కూల్ యాజమాన్యం వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు తమ లక్ష్యసాధన కోసం పట్టుదల క్రమశిక్షణతో చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు

మిగతా 2లో

# భూగర్భ జలాల అభివృద్దే మానవాళికి మనుగడ

- -ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయాలి,,,
- -భవిష్యత్తులో మనం ఆదా చేసే నీరే జీవనాధారం,,,
- -నీటిని వృధా చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు
- -తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భూగర్భ జలాల వృద్ధి మానవాళి మనుగడకు సంజీవనీగా పనికొస్తుందని, ప్రతి ఒక్కరూ ఇప్పటినుండే నీటిని ఆదా చేసి, తమ పరిసర ప్రాంతాలలో ఇంకుడు గుంతలు సహాయంతో నీటిని అందులోకి పంపి, భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేయాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నాడు రాజంపేట మండలం, ఊటుకూరు గ్రామపంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు రాయపరాజు పెంచల్ రాజు పొలంలో నీటి కుంటల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి యొక్క విలువను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, నేడు మనం ఆదా చేసే ప్రతి నీటి బొట్టు భవిష్యత్ తరాలకు వరంగా మారుతుందని, వర్షాలు తక్కువగా ఉన్న సమయంలో మనకు బోర్ల ద్వారా నీరు బయటికి రావాలంటే భూగర్భ జలాల

మిగతా 2లో



## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు : యస్ఐ



**రామాపురం మేజర్ న్యూస్:** శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బెట్టింగ్‌లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని రామాపురం యస్ఐ సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రాయచోటి డిఎస్పి క్రిష్ణ మోహన్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. రామాపురం లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు వారు తెలిపారు.వారు అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు. బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.. ప్రత్యేక బృందంతోపాటు తాను తమ సిబ్బందిలు కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హెూటల్స్‌లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు. తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సూచించారు.

## మెడికల్ షాపులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని షాపులపై విజిలెన్స్,ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మదనపల్లిలో విస్తృత దాడులు నిర్వహించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలోని బృందం మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని షాపుల్లో మందుల కొనుగోలు,అమ్మకాల మధ్య తేడాను తనిఖీల్లో గుర్తించామన్నారు.ఈ మేరకు ఆయా షాపుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామన్నారు.మందులషాపు నిర్వాహకులు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించకూడదన్నారు.నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మకాలు జరిగిన వెంటనే వాటిని వన్ అండ్ వన్ రిజిస్టరులో తప్పక నమోదు చేయాలని సూచించారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించి మందులు విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని,తద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## కూలికి వెళ్లి రైతు ఆకస్మిక మృతి...



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం కరువు కు పుట్టినిల్లు. భూములున్నా సకాలంలో వర్షాలు లేక సాగునీటి సౌకర్యంలేక వేసిన పంటలకు గిట్టుబాటు లేక రైతులు దినసరి వలస కూలీలకు వెళ్లి ప్రమాదంలో మృత్యువాత పడింది ఓ రైతు దీనగాథ. తంబళ్లపల్లి మండలం గుండ్లపల్లి పంచాయతీ చెట్లవారిపల్లి కు చెందిన మాచి రెడ్డి గారి సిద్ధారెడ్డి (55) మధ్యతరగతి రైతు. జీవనోపాధి కోసం పలువురు సుదూర ప్రాంతాలకు టమోటా కర్రలు నాటే పనికి వెళుతుండగా సిద్ధారెడ్డి సైతం విధిలేని పరిస్థితుల్లో మదనపల్లెకు సమీపంలోని చెంబకూరు సమ్మిరెడ్డిగారిపల్లిలో టమోటా పంటలకు కర్రలు నాటే పనికి వారం రోజులు క్రితం వెళ్ళాడు. అక్కడ టమోటా కర్రలు తరలించే క్రమంలో ఆ కర్రలు మొత్తం సిద్ధారెడ్డి మీద పడి కర్రలు తలలో దిగడం తోపాటు కింద రాళ్లు తలకు తగిలి తీవ్ర రక్త గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సిద్ధారెడ్డిని మదనపల్లె ఆసుపత్రికి తరలించగా పరిస్థితి చేయి దాటిందని వెంటనే బెంగళూరు వెళ్లాలని సూచించారు. బెంగళూరు సెయింట్ జాన్స్ ఆస్పత్రిలో మెరుగైన చికిత్సకు చేర్పించారు. వారం రోజులుగా సిద్ధారెడ్డి ఆరోగ్యం క్షీణించి కోమాలోకి వెళ్లాడు. ఆయన ఆరోగ్యం కోసం కుటుంబ సభ్యులు ఇంటి వద్ద నుండి నగనట్రా అమ్ముకుని అందిన కాడికి అప్పులు చేసి సుమారు ఆరు లక్షలకు పైగా ఖర్చు చేశారు. శనివారం తెల్లారి జామున పరిస్థితి విషమించి సిద్ధారెడ్డి ఆసుపత్రిలో కన్ను మూశాడు. జీవనోపాధికి వెళ్లి విగత జీవుడై రావడం, పుట్టెడు అప్పులు మిగలడం ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. డబ్బులు పోతే పోనీ మనిషి మిగలకపాయనే స్వామి అని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. జూనోపాధి కోసం వెళ్లి మృత్యువాత పడిన సిద్ధారెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు,ప్రజలు కోరుతున్నారు.

## చేతి వృత్తులు వారికి సబ్సిడీపై రుణాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ నాగార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చేతి వృత్తులు చేసే వారికి పనిముట్లు కొరకు ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు చేసే విలువ గల పరికరాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైల్వే కోడూరు ఎంపిడిఓ నాగార్జున రావు తెలియజేశారు.శనివారం



స్థానిక కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో బీసీ చేతి వృత్తులు లబ్ధి దారులతో సమావేశం నిర్వహించారు. ఈ అవకాశాన్ని బీసీ లకు చెందిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.







## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**(మొదటి పేజీ తరువాయి)**సాధించవచ్చు నన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యం గల విద్యను అభ్యసించి తమకుతాము భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రసాద్ బాబు తెలిపారు. అనంతరం స్కూల్లో నిర్వహిం చిన పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రసాద్ బాబు బహుమ తులను అందజేశారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబుని స్కూల్ యాజమాన్యం సుగవాసి మురళి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో కదిరి ఉదయ్ భాస్కర్ , సుగవాసి జానకిరామ్, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల అభివృద్దే మానవాళికి మనుగడ



**(మొదటి పేజీ తరువాయి)** పుష్కలంగా ఉండాలని, అందుకే మనం వాడే నీటిని కూడా భూమిలోకి పంపే విధంగా భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలని, అలా చేపట్టినప్పుడే తాగు సాగునీటికి ఇబ్బంది ఉండదని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ అవసరాలకు ఈ కుంటలను ఉపయోగించుకుంటూనే వీటిలో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సాలయ్య, జే ఈ మీనా కుమారి, టీఏ శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,సర్పంచ్ ఈశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యదర్శి కొండా శ్రీనివాసులు,బిజెపి పార్లమెంట్ నాయకులు చమర్తి మహేష్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్,తెలుగు యూత్ పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,సింగన పరశురాం నాయుడు, సూర్యనారాయణ రాజు,వార్డు మెంబర్ శేఖర్ రాజు,బాలరాజు సుబ్బరామ రాజు,శకునాల సుందర్ రాజు, లవడీ చెంగల్ రాజు,సాంబారు లక్ష్మీనారాయణ,సాలవ కొండయ్య రాజు,లక్ష్మీపతి రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆల్విన్ కర్మాగారం అభివృద్ధి జరిగేనా..

**(మొదటి పేజీ తరువాయి)**నియోజకవర్గం లో ఉండి కూడా పరిశ్రమలకు అనువైన ప్రదేశాలు ఉన్నప్పటికీ వాటినీ నీరుగా అరుస్తూ ఉండడం స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లి ఉపాధి వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజంపేట నియోజకవర్గం శాసనసభ్యులకు మండలాని చెందిన వారే ఎన్నికైనప్పటికీ మండలానికి మాత్రం చేసిన అభివృద్ధి ఏమీ లేదు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. సంవత్సరానికి వందల సంఖ్యలో ఇంజనీర్లు పోస్ట్ గ్రాడ్యుయేట్లు చదివిన యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాల వేటలో ఉన్నారు. గెలిచే నాయకులు స్వరాపం కొంతమంది ప్రజా సమస్యలు ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఉపాధి నెలకొల్పే దిశగా ముందుకు పోతే మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని స్థానికులు అంటున్నారు.

### ఆల్విన్ కర్మాగారం పునరుద్ధరిస్తే యువతకు మేలు



..విశ్వనాథ్ ఆర్ముగం.
ఐకెపిఎస్ ప్రధాన కార్యదర్శి

నందలూరు మండలంలోని ఆల్విన్ కర్మాగారాన్ని పునరుద్ధరిస్తే యువతకు ఎంతో మేలు జరుగుతుందని ప్రస్తుతం ఉద్యోగాల కొలతతో ఇతర రాష్ట్రాల వైపు యువత చూపు ఉందని అక్కడ సరైన ఉపాధి లేక ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రస్తుత ప్రభుత్వమైన ఈ కర్మగారంపై దృష్టి సాధించాలని కోరుకుంటున్నాము .

### మండల భౌగోళిక పరిస్థితి ఎంతో మేలు



..ఆరెగల మణి
మణి మెడికల్స్.

నందలూరు మండలంలో భౌగోళిక పరంగా అన్ని వసతులు కలిగి ఉన్నప్పటికీ పరిశ్రమల అభివృద్ధి చేయడంలో నాయకుల చిన్న చూపు చూస్తున్నారు. రవాణా మంచినీటి వసతి రైల్వే వంటి వసతులు ఉన్న పరిశ్రమల లేకపోవడం మా దురదృష్టం దీనిపై నాయకులు పునరాలలోచించాలి.

### ఉద్యోగాల కోసం ఇక్కడికి వచ్చేవారు నేడు ఎక్కడికో వెళ్ళాలి



..తాటి సుబ్బరాయుడు
మాజీ ఆల్విన్ ఉద్యోగస్తులు.

ఆల్విన్ కర్మగారం నందలూరులో ఉన్నప్పుడు రాష్ట్రం నలుమూలల నుండి ఇక్కడికి ఉపాధి కోసం వచ్చేవారని ప్రస్తుతం ఈ కర్మాగారం మొదలవడంతో ఇక్కడున్న యువత ఇతర రాష్ట్రాలకి ఉపాధి కోసం వెతుకులాట సాగిస్తున్నారు. కనుక ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వమైన మా మండలంపై దృష్టి సాధించాలని కోరుకుంటున్నాము.

## వందశాతం అక్షరాస్యత సాధించాలి

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో 21 పంచాయతీలలో నిరక్షరాస్యులైన వారికి పరీక్షలు నిర్వహించాలని సంఘమిత్రలకు ఏపీఎం గంగాధర్ సూచించారు. శనివారం వెలుగు కార్యాలయంలో సంఘమిత్రలు, వివో సభ్యులతో ఆయన సమీక్ష జరిగి మండలంలో వందశాతం అక్షరాస్యత సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వంద శాతం లక్ష్య సాధనకు సంఘమిత్రలు సహకరించాలని కోరారు. సదస్సులో మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ మాజీ సీఎం పర్యటన

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీ రాజ్ కన్వెన్షన్ హాల్ నందు కోడూరు పట్టణానికి చెందిన వేణుగోపాల్ రాజు కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వార్య కారణాలవల్ల రావడంలేదని రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. అనివార్య కారణాల వలన మాజీ ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి రావడంలేదని అధిష్టానం ద్వారా తెలిసినట్టు రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు.

## చేతి వృత్తులు వారికి సబ్సిడీపై రుణాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ నాగార్జున రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చేతి వృత్తులు చేసే వారికి పనిముట్లు కొరకు ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు విలువగల పరికరాలను అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగాఉందని రైల్వే కోడూరు ఎంపిడిఓ నాగార్జున రావు తెలియజేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో బీసీచేతివృత్తులు లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు.

CHANGE OF NAME

I, RAYIPATI SIVA KUMAR (OLD NAME), POSSPORT NO. X0937350, R/O. H.NO. 6/45, ARUNDATHIWADA, PATUR , NANDALUR (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS RAYAPATI SIVA KUMAR (NEW NAME), S/O. R.DURGAIAH.

# ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యత్నం

– జిల్లా ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేస్తే పోరాటం తప్పదు : సిపిఐ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పి4 పద్ధతిలో మెడికల్ కళాశాలలు మారుస్తున్నామని,అందులో భాగంగానే మదనపల్లి ప్రభుత్వ అసుపత్రిని కూడా కార్పొరేట్ కంపెనీలకి అప్పగిస్తున్నారని సిపిఐ నాయకులు కృష్ణప్ప,సాంబ శివ,మురళిలు ఆరోపించారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించడం కోసం హాస్పిటల్లో వైద్యాన్ని బలహీనపరుస్తూ 70 మంది ఉన్న డాక్టర్లని 14 మందికి తగ్గించారని,ఉన్న డాక్టర్లకు కూడా ట్రాన్స్ఫర్లు రెడీగా ఉన్నాయని,బడ్జెట్లో కూడ డబ్బు తగ్గించడం వల్ల,ఆసుపత్రిలో మెడిసిన్ కూడా లేదన్నారు.వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ నుంచి తీసుకొచ్చి వైద్యం చేపించుకునే పరిస్థితిని ప్రభుత్వమే సృష్టించిందని తెలిపారు.త్వరలోనే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని "సేఫ్ క్లోస్" చేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు.ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది కూడా ఇది ప్రభుత్వాసుపత్ర లేక పి4 పద్ధతుల్లో ప్రైవేటు వాళ్ళకు అప్పగించేశారా అర్థం కావడం లేదని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యం కోసం వస్తున్న పేషెంట్లను వైద్యం చేయకుండా ప్రతి చిన్న సమస్యకి రెఫర్ చేస్తున్నారన్నారు.గర్భిణీ స్త్రీ కడుపు నొప్పితో ఆసుపత్రికి వస్తే ఒక్క ఇంజక్షన్ వేయలేక తిరుపతికి రిఫర్ చేశారని,రెండు రోజులు క్రితం మౌలాలి అనే యువకుడు యాక్సిడెంట్ అయి వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఆక్సిజన్ మాస్క్ లేక డాక్టర్ అందుబాటులో లేక ప్రాణాలు కోల్పోయారన్నారు.ఈ మరణాలకు ప్రభుత్వమే కారణమని వారు ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వంలోనే కొనసాగిస్తామని చెప్పి రెండు నెలలు గడుస్తున్నాఇప్పటివరకుఅతీగతిలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచనలు మార్చుకొని ఆసుపత్రిని ప్రభుత్వంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రెడ్డి,సూరి తదితరులు పాల్గొన్నారు.

# జీవనాదారం కోల్పోయి - జీవచ్ఛవంలా పడి




గ్యాస్ ప్రమాదంలో గాయపడ్డ కృష్ణయ్య

**కురబలకోట మేజర్ న్యూస్ :** రేకెక్కాడితే కానీ డొక్కాడని జీవనం ఇతడిది.నోటికాడి బువ్వ పోవాలంటే రోజంతా ఇక్కడ కష్టపడాల్సిందే పొట్టకూటికోసం ఉన్న ఊరినీ కన్నవారిని,బంధువులను వాడాలి బ్రతుకు జీవుడా అంటూ అంగళ్ళు కోచి చేరాడు.ఇక్కడ చిన్న టీ స్టాల్ నడుపుకొంటూ భ్రాతుకు బండిని సాగదీస్తున్నాడు.అది జరిగితే కానీ పిల్లలను చదివించుకోలేని పరిస్థితి అతనిది.ఐతే విధి వక్రించింది.గ్యాస్ రూపంలో జీవనాన్ని మకబళించి అతడిని గాయపరిచింది.దీంతో ఉన్న జీవనాదారం కోల్పోయి జీవచ్ఛవంలా ఆసుపత్రిలో పది రోదిస్తున్నాడు.అంగళ్ళు బస్టాండ్ లోని ఒక టీ స్టాల్ లో తెల్లవారు జామున గ్యాస్ సిలిండర్ పేలిన స్ఫంఘటన చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో టీ స్టాల్ యజమాని తీవ్రంగా గాయపడగా భవనం కూలిపోయింది.అంగళ్ళు కూడలి జాతీయ రహదారి కావడంతో ఎక్కడెక్కడి నుంచో బ్రతుకు దెరువుకోసం చిరువ్యాపారులు ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఇలాంటి ఘటనలు ఒక్కసారిగా చుట్టుప్రక్కల వ్యాపార దుకాణ దారులకు భయాందోళనలను సృష్టించడం,గ్యాస్ ఏజెన్సీల నిర్లక్షణానికి సూచనగాకనబడుతోంది.గతంలోఇదేమండలంలోని తెట్టు గ్రామ పంచాయతీలోని గలేటివారివుపల్లిలో ఇలాంటి సంఘటనే జరిగి నివాసగృహాన్నికూడాభాదితులు కోల్పోయారు.ఇప్పుడు ఈసంఘటనతో ఒక కుటుంబం బతుకు దెరువును కోల్పోయి వీదిన పడింది.

గ్యాస్ ప్రమాదంలో రూ.200000/- నష్టం :

అగ్ని మాపక అధికారి...శివప్ప శనివారం ఉదయం 07:01 నిమిషాలకు అంగళ్ళు నందు అగ్నిప్రమాదం జరిగినది అని సమాచారం అందిన వెంటనే,అగ్ని మాపక అధికారి జి .శివప్ప సిబ్బంది ఆధ్వర్యంలో వెంటనే అగ్నిప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్నాము, వెళ్ళేసరికి లీకేజీ ఎల్పిజి వలన బ్లాస్ట్ జరికి ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయినది. అతని వివరులు కే .కృష్ణయ్య , వయస్సు (55), అని తెలిపినారు. సదరు వ్యక్తిని హాస్పిటల్ కి తరలించి, అగ్నిప్రమాదంను పూర్తిగా అర్పివేయబడినది. ఇ ప్రమాదం లో సుమారు 200000/- నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు. అక్కడ ఉన్న ప్రజలకు ఎల్పిజి అగ్నిప్రమాదాలు మరియు వాటి నివారణ చర్యలు గురించి అగ్నిమాపక అధికారి అవగాహన కల్పించారు. అంగళ్ళు లో గ్యాస్ సిలిండర్ ప్రమాదాయానికి గురైన సంఘటనా స్థలాన్ని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ పరిశీలించారు.



# పని ఒత్తిడి తగ్గించండి మహా ప్రభో...!

– పంచాయతీ కార్యదర్శులు



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శనివారం ఎంపీడీవో హరి నారాయణకు పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడితో సతమతమౌతున్నామని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ పరధిలోని సుమారు ముప్పై రకాల పనుల పర్యవేక్షణకే సమయం చాలడం లేదని, దీనికి తోడు సచివాలయ సిబ్బందితో కలిసి మరో 20 రకాల సర్వేలు పంచాయతీ కార్యదర్శులతో చేయించడంతో పని ఒత్తిడి పెరిగి సతమతమవుతున్నామని పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని వారుకోరారు.ఈకార్యక్రమంలో కార్య దర్శులుసమరసింహారెడ్డి,ప్రశాంత్, రాణమ్మ, లావణ్య,రెడ్డి రాణి, శివప్రసాద్, సురేష్, అజాద్,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉపాధి హామీ పథకంలో ఫారం పాండు పనులను సద్వినియోగం చేసుకోవాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్లపల్లి గ్రామపంచాయతీలో, దేవాలవారిపల్లి.. సి.వెంకటరామరాజు పొలంలో ఫారం పండు గ్రౌండింగ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతు రైతులు ఉపాధి హామీ పథకంలో ఫారం పాండు పనులను సద్వినియోగం చేసుకోవాలి రైతులు తమపొలాల్లో ఇప్పటివరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 42 ఫారం పాండు పనులను ప్రారంభించడమైనది. పీలేరు మండలం నందు 250 ఫారం పాండు పనులు జూన్ నెల చివరి నాటికి పూర్తి చేయవలసి ఉండగా ఈరోజుటికి మొత్తము 162 పారం పాండు పనులు జరుగుతున్నవి. కావున ప్రతి రైతు కూడా తన పొలంలో పారం పండు పని చేసుకొని నీటి సంరక్షణ చేసుకోవాలని మరియు ఆర్తిక అభివృద్ధి చెందాలని ఏపీవో అశోక్ కుమార్ రెడ్డి రైతులను కోరడమైనది.

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

– రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులు,ప్రజలు వినియోగించుకోవాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లి మండలం మాచిరెడ్డిగారి పల్లి వద్ద వెంకటప్ప పొలంలో ఫారం పాండ్ నిర్మాణం కొరకు భూమిపూజ జరిగింది.ఈ కార్యక్రమానికి సర్పంచ్ మధు,రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి అర్.జె.వెంకటేష్,క్లస్టర్ ఇంచార్జ్ శంకర, బూత్ ఇన్చార్జి శివకృష్ణ,మండల ఏపిఎం టెక్నికల్ అసిస్టెంట్ పద్మావతమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ శివ గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఒక వరమని పేర్కొన్నారు.పేద రైతులు ఉద్యానవన పంటలను పెట్టుకోవడం ద్వారా 100 శాతం సబ్సిడీ పొందగలు గుతున్నారని, ముఖ్యంగా ఈ ప్రాంతంలో మామిడి చెట్లుపెంపకంఅధికంగాఉన్నదన్నారు.పనిదినాలకల్పనలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఒకేరోజు గ్రామ సభలు, రాష్ట్రంలో నిర్వహించడం ద్వారా గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పారని గుర్తుచేశారు. అదేవిధంగాఎన్ఆర్ఈజీఎస్కింద 4000 కిలోమీటర్లు రోడ్లు నిర్మాణం చేయడంజరిగిందనితెలిపారు.రాష్ట్రవ్యాప్తంగానేడు ప్రతి పంచాయతీలో ఒక్కో ఫారం పాండు ప్రారంభోత్సవం చేస్తున్నారని ప్రతి పంచాయతీకి 20 లక్షలు పారం పాండ్లకు నిధులు మంజూరు చేశారని,గోకులం కింద రైతులకు షెడ్లు నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని వివరించారు.ఎన్ఆర్ఈజీఎస్నిధులను ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పుడు ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు.

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR**
**COLLEGE OF ENGINEERING KALIKIRI (AUTONOMOUS)**

**KALIKIRI-517234, ANNAMAYYA (Dt)., A.P., INDIA.**

Tender No.02/JNTUACEK/Estt/Lease of College Stores/2025/Date:23-03-2025

**TENDER NOTICE**

Sealed tenders are invited for the lease of College Stores at JNTUA College of Engineering (Autonomous), Kalikiri for a period of One year. The tender document containing conditions and other particulars can be obtained from the Principal, JNTUA College of Engineering (autonomous), Kalikiri on payment of Rs. 2,950/- (Rupees two thousand nine hundred and fifty only) including GST (Non-refundable) in the form of Demand Draft in favour of **"The Principal, JNTUA College of Engineering, Kalkiri"** drawn on any nationalised bank payable at Kalkiri.

Important Details along with time lines:
1.Issue of Tender document (To be collected in person): From 24-03-2025
2. Last date for receipt of Tender document (in person): 03-04-2025 up to 01.00 PM
3. Opening of Tenders: 03-04-2025 at 03.00 PM

**Sd/-**
**Principal**

# గ్రామీణ రహదారుల అభివృద్ధే లక్ష్యం

– సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ – ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం – తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**వీరబల్లి, మేజర్ న్యూస్:** గ్రామీణ రహదారుల అభివృద్దే లక్ష్యంగా, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నాడు వీరబల్లె మండలం నేతి వాండ్ల పల్లె గ్రామం నందు నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు, బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ మరియు జనసేన పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసి పనులను చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతులకు కృషి చేస్తామని, ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. గతంలో రహదారులు ఎలా ఉండేవో, నేడు ఎలా ఉన్నాయో ప్రజలు గుర్తించాలని,





రహదారులు బాగా లేకపోతే అనేకమంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ప్రజలకు అనేక అవస్థలు ఎదురవుతాయని, ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి నాణ్యమైనరోడ్లనునిర్మిస్తేవారిప్రయాణంతోపాటు పరిసరాలుమంచిగాఉంటాయనిఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలోటిడిపి,జనసేన, బిజెపి పార్టీలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బుడుగుంటపల్లిలో నీటి కుంటకు భూమిపూజ చేసిన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** నీటి వనరుల సంరక్షణకుప్రతి ఒక్కరూ పాటుపడాలని కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మార్చి 22, శనివారం నాడు రైల్వేకోడూరు మండలంలోని కె. బుడుగుంటపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు పంట పొలాల్లో నిర్మించ తలపెట్టిన నీటి కుంటకు ,రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి భూమిపూజ చేశారు. నీటికుంట భూమి పూజకు ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు విచ్చేసిన ముక్కా రూపానంద రెడ్డి కి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తుం



దన్నారు. అలాగే, రైల్వేకోడూరు నియోజకవర్గంలో నీటి వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## షిరిడీ సాయినాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలి

– షిరిడీ సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో శోభాయమానంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవ పూజలు జరుగు చుండడం అభినందనీ యమని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లో వెలసిన షిరిడీ సాయి బాబా ఆలయ 25 వ వార్షికోత్సవ పూజల్లో శనివారం మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హెూమాలలో పాల్గొన్నారు. షిరిడీ సాయినాధుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో హెూమాలు, పూజలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. షిరిడీ సాయి నాధుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ బయారెడ్డి, కమిటీ సభ్యులు లయన్ నాగేశ్వర్ రావు,సూరం వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బ్రహ్మకుమారి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బ్రహ్మకుమారి తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వచ్చినప్పుడు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తారని, వడదెబ్బ తగలకుండా ప్రజలు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైతే తప్ప వృద్ధులు, పిల్లలు బయటకువెళ్లకుండా ఉండేందుకు ప్రయత్నం చేయాలని డాక్టర్ బ్రహ్మకుమారి తెలిపారు.

# రెవెన్యూ సదస్సులకు ముచ్చటగా మూడు నెలలు

– ఒక సమస్య పరిష్కారం చూపని రెవెన్యూ అధికారులు – అక్కడి సమస్య అక్కడే పరిష్కారం అంటూ సదస్సులు – భూమి ఆన్లైన్ లో ఒకరిది .. అనుభవంలో వేరొక్కరు – అధికారులకు పిర్యాదు చేసిన ఫలితం శూన్యం



తమ ఇంటి ప్రహరీ గోడ కబ్జా గురైందని అర్జిస్తున్న మహిళ

**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీ నుండి మండలాల్లోని రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు అనే కార్యక్రమాన్ని ఒక నెలపాటు నిర్వహించారు అందులో కొన్ని వందల అర్జీలు ఫిర్యాదు దారుల నుండి వచ్చాయి వాటిని పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలం అయ్యారని అర్జీదారులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 6వ తేదీన పాటూరు గ్రామ పంచాయతీలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ వచ్చి మీ పంచాయతీ సమస్యలు మీ పంచాయతీలోని పరిష్కరించబడతాయి అని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చినటువంటి హామీ హామీగానే ఉండింది తప్ప పరిష్కారం అనేది జరగలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. మండల మొత్తం 11 పంచాయతీలు గాను 30 రోజులు గ్రామ సదస్సులు నిర్వహించడం జరిగింది. ప్రతి పంచాయతీ నుండి భారీగా సమస్యలు వచ్చినప్పటికీ వాటి పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా భూ సమస్యలపై ఏర్పాటు చేసిన ఈ సదస్సులో నాయకుల చేతివాటం ప్రదర్శించడం జరిగింది. వారికి వత్తాసు గా రెవెన్యూ అధికారులు వాయిదాలు వేయడం తప్ప సమస్యను పరిష్కరించలేక పోవడం దారుణం. భూమి ఆన్లైన్లో పేరు ఉన్నప్పటికీ దానిని కబ్జా చేసి అనుభవించేవారు మరొకరు అనిసామాన్యులుఅధికారులదగ్గరసమస్యలను వినిపించినప్పటికీ దాన్ని పెడచెవున పెట్టడం తప్ప చేసింది ఏమీ లేదని సామాన్యులు అంటున్నారు. గ్రామ సమస్యలు గ్రామంలోని పరిష్కారం అవుతాయి అన్న ఆనందం ఆవిరై పోయిందని , రాజకీయ బలం, ఆర్థిక బలం ముందు అధికారులు తలవంచాల్సిందే అని మరొకసారి రుజువైంది



రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ (ఫైల్ ఫోటో)



గత తహసిల్దార్‌కు కబ్జాకు గురైన తన భూమిని చూపిస్తున్న పట్టాదారులు

అనిఅర్జీలుఇచ్చిన ప్రజలు అంటున్నారు. సమస్య చిన్నదైనా పెద్దదైన రెవెన్యూ అధికారులు మాత్రం రాజకీయ నాయకులకు తల ఊపడం లోనే నిమగ్నమై ఉన్నారని ప్రధాన ఆరోపణ. ప్రజా సమస్యలు అంటే పరిగణలోనికి రావని తేటతెల్లమై పోయింది. గత ప్రభుత్వంలో జరగని న్యాయంప్రస్తుతకూటమిప్రభుత్వంలోనైనా జరుగుతుందన్న ఆశతో ఉన్న ప్రజలకు ఆడి ఆశలే మిగిలాయి.

# మదనపల్లి అభివృద్ధే అజెండాగా అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించా

- వంద ఎకరాల్లో ఐటీ పార్క్ ఏర్పాటుకు కార్యాచరణ - ఐదేళ్ల వైకాపా పాలన 20 ఏళ్ల అభివృద్ధిని వెనక్కి నెట్టింది - మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వ్యాఖ్యలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నియోజకవర్గం అభివృద్దే ఎజెండాగా అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించినట్లు,మదనపల్లి పట్టణంలో వంద ఎకరాల్లో ఐటీ పార్కును అభివృద్ధి చేయడానికి బాధ్యతలు చేపట్టడం జరిగిందని మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.శనివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 26 రోజులు పాటు జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్,అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,విద్య,ముస్లిం మైనార్టీల సమస్యలపైన సమగ్రంగా మాట్లాడడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,మంత్రి,స్పీకర్ తమకు అవకాశం ఇచ్చారని తెలిపారు.మదనపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా,సొంత ఎజెండా ఏమీ లేకుండా తాము పనిచేస్తున్నామన్నారు.నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను పూర్తి బాధ్యతతో పనిచేస్తున్నామన్నారు. మొదటి సారిగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రోడ్లు విస్తరణ చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. ఉమ్మడి జిల్లాలలో స్విమ్స్,రుయా ఆసుపత్రుల తర్వాత మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రికే ఎక్కువమంది రోగులు వైద్యం కోసం రావడం జరుగుతుందని గుర్తు చేశారు.కావున మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.దేశానికి జాతీయగీతాన్ని అందించడమే కాకుండా లక్షలాది మందిని విద్యావంతులుగా చేసిన దివ్యజ్ఞాన కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నట్లు చెప్పారు.నియోజకవర్గంలో నిమ్మనపల్లి - రామసముద్రం మండలాలకు రోడ్లు విస్తరణ,టమోటో ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు,మదనపల్లి పరిసరాల్లో వంద ఎకరాల్లో ఐటి పార్కుకు భూమి సేకరించి ఎంఎస్ఎంఈ క్రింద అభివృద్ధి చేయడానికి బాధ్యతలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.పట్టణ పరిసరాల్లో డికెటి భూములు కాపాడటం కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరామని తెలిపారు.కోళ్లబైలు కాలనీలో సుమారు 5 వేల మంది ప్రజలు నివాసం వుంటున్నారని,వారికి రోడ్లు,త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఇప్పటికే ఎన్ఆర్ ఈజిఎస్ క్రింద 12 కోట్లతో రోడ్లు వేశామని, మరో పది కోట్లతో రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టడం జరిగిందన్నారు.మైనార్టీల వక్ఫ్ ఆస్తులను, ఎండోమెంట్ ఆస్తులను అన్యాక్రాంత్రం చేస్తే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.త్వరలో నే మదనపల్లి జిల్లా రాబోతొందని,అలాగే మదనపల్లికి మహర్ధశ వస్తోందని ప్రకటించారు. మునిసిపాలిటీలో ఈనెల ఆఖరుకు సిఎఫ్ఎంఎస్ కు ప్రభుత్వం స్వస్తి పలుకుతోందని వివరించారు.నియోజకవర్గంలో గడిచిన 10 సంవత్సరాల వైసిపి పాలనలో అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కు వెళ్లిందని విమర్శించారు .రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్,ది మదనపల్లి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్,టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్ మరియు బాలు స్వామిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రెండు కళ్లుగా ముందుకు తీసుకువెళ్తోందని స్పష్టం చేశారు.ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా సూపర్ సిక్స్ పథకాలను విడతల వారీగా అమలు చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందన్నారు.రానున్న మేనెలలో తల్లికి వందనంతోపాటు రైతు భరోసా నిధులు అర్హుల ఖాతాల్లో జమ చేయడమే కాకుండా,జిల్లాల పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతొందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిటిఎం మాజీ సర్పంచ్ రెడ్డి రాంప్రసాద్, టిడిపి నాయకులు ముసలికుంట నాగయ్య,బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లివెంకటరమణారెడ్డి,డాన్స్ రెడ్డెప్ప, షంషీర్,బెల్లె రెడ్డి ప్రసాద్,మండిపల్లి మధుసూదన్ రెడ్డి, జేసీబి వేణు,బిల్డర్ రామకృష్ణ,కత్తి లక్ష్మన్న,చల్లా నరసింహులు,బోనాసి జాన్ బాబు,రాటకొండ శ్రీని వాసులు నాయుడు,ప్రభాకర్,బాబు నాయుడు,పూల మురళి, టిఎన్టియుసి ఖాసిం,చెంద్రాయుడు,దుబ్బిగాళ్ల భాస్కర్, జంగాల వెంకటరమణ,రైస్ మిల్ శశి కుమార్, చిన్న మహేష్,రాజేష్,మంజునాథ్,ముద్దుకృష్ణమ నాయుడు, సాయి,హసీనా,శ్యామలమ్మతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో ప్రార్ధనలు నిర్వహించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి





**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**శ్రీ శ్రీ శ్రీ సమర్ధ సద్గురు శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట 25వ వార్షిక మహోత్సవం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో ఉన్న సాయిబాబా గుడిలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా



డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సాయిబాబాకు ప్రార్ధన నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో 'బీహార్ ఆవిర్భావ దినోత్సవం'

పోతు గుంట రమేష్ నాయుడు



**రాజంపేట, మేజర్న్యూస్ :** రాజంపేటలోని తన స్వగృహంలో బిజెపి ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ పార్టీ ఆదేశాల మేరకు బీహార్ నుండి వలస కార్మికులుగా వచ్చి రాజంపేటలో పనిచేస్తున్న కంచ్ బిహారి, హరి ఓం కుమార్ బీర్బల్ వారికి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం జ్ఞానం, సంప్రదాయం మరియు సాంస్కృతిక వారసత్వానికి నిలయమైన బీహార్ ఎల్లప్పుడూ దేశానికి నాయకత్వం మరియు కొత్త శక్తిని అందించింది చరిత్ర యొక్క అద్భుతమైన అధ్యాయాల నుండి ఆధునిక భారతదేశం సృష్టి వరకు, బీహార్ ప్రతి రంగంలోనూ తన చెరగని ముద్రను వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం బీహార్ను పురోగతి, శ్రేయస్సు స్వావలంబన యొక్క కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉంది. బీహార్ రాష్ట్ర ప్రజలకు ఆనందం, శాంతి పురోగతిని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎన్.సి.సి విభాగం వారు ప్రపంచ జల దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక సందర్భమన్నారు.ఈ రోజు మనకు నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని, రుతుపవనాల ప్రభావం తగ్గిపోవడం,భూగర్భ జలాలు ఎండిపోవడంతో నీటిసంక్షోభం ఏర్పడిందన్నారు.మానవ చరిత్ర మొత్తం జలవనరులతోనే ముడిపడి ఉందని,జీవం నీటితో మొదలైంది,ప్రకృతి నీటితోనే నడుస్తోంది,అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి.జీవవైవిధ్య రక్షణ,జీవం నీటితోనే సాధ్యమవుతుందన్నారు.ఇవన్నీ తెలిసినా ఈరోజు జరుగుతున్నధీ నీటిని వృధా చేస్తూ కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నామన్నారు.ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే,ఉన్న నీటిని వృధాగా నేలపాలు చేస్తున్నాం.నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారు చేస్తున్నామన్నారు.విద్యార్థులు ప్రతి ఒక్కరికి వీటిపై అవగహన కల్పించాలని నీటిని కాపాడాలని,ప్రతి నీటి బొట్టు విలు వైందనే విషయాన్నీ తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో యెన్.సి.సి క్యాడెట్స్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా సేవ్ వాటరుపై క్యాడెట్స్వేసినచిత్రలేఖనాలను ప్రదర్శించారు.

# కేజీబివిలో దరఖాస్తుల ఆహ్వానం



**సిద్దవటం మేజర్న్యూస్ :** కడప జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాల్లో అర్హులైన విద్యార్థుల ప్రవేశాలకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా సమగ్ర శిక్షా అకాడమిక్ మానటరింగ్ అధికారి వీరేంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడు తూ జిల్లా సమగ్ర శిక్షా ప్రాజెక్టు అధికారి నిత్యానందరాజు ఆదేశాల మేరకు కేజీబివి లలో ఆరు నుంచి ఇంటర్ వరకు చదివేందుకు అర్హులైన బాలికలు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 12 వ తేది లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూరు శాతం సీట్ల భర్తీ కోసం ఎంఈఓలు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు సమష్టి కృషి చేయాలని ఆయన సూచించారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఫోక్సో, ఐపీసీ, బి.ఎన్.ఎస్ చట్టాలపై అవగాహన సదస్సు



– న్యాయప్రతిపత్తి, నైతికతపై విద్యార్థులకు మార్గదర్శనం

**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేటలో అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో శనివారం ఫోక్సో చట్టం, ఐపిసి , బిఎన్ఎఫ్ చట్టం పై అవగాహన సదస్సు అత్యంత ప్రభావవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మార్గదర్శకత్వంలో, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రాజంపేట ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. చట్టపరమైన అవగాహనను పెంపొందించడం, విద్యార్థులలో నైతిక విలువలు, బాధ్యతాయుత పౌరసత్వం గురించి బోధించడం ఈ సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యంగా నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత , ఫోక్సో చట్టం-2012 ఇండియన్ పీనల్ కోడ్ లోని ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించి, సమాజానికి న్యాయపరమైన అవగాహనతో కూడిన పౌరులుగా ఎదిగేలా ప్రేరణనిచ్చే కార్యక్రమంగా నిలిచింది. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా. ఎస్. ప్రవీణ్ కుమార్ (ఛైర్మన్, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మూడవ అదనపు జిల్లా జడ్జి, రాజంపేట) మనోజ్ రామ్నాథ్ హెగ్డే, (అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, రాజంపేట) హాజరై తమ విలువైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రసంగిస్తూ, ఫోక్సో చట్టం-2012 ముఖ్య ఉద్దేశం 18 ఏళ్ల లోపు పిల్లలను లైంగిక దాడులు, వేధింపులు, పోర్నోగ్రఫీ వంటి నేరాల నుండి రక్షించడమేనని వివరించారు. చట్టం ప్రకారం లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠినమైన శిక్షలు విధించబడతాయని, పిల్లల హక్కులను పరిరక్షించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కీలకపాత్ర పోషించాలన్నారు. చట్టపరమైన రక్షణతో పాటు పిల్లలకు మానసికంగా సహాయపడటంలో ప్రతిఒక్కరూ ముందుండాలని సూచించారు. అలాగే శ్రీ. మనోజ్ రామ్నాథ్ హెగ్డే ప్రసంగిస్తూ, ఐపీసీ మరియు బి.ఎన్.ఎస్ చట్టాల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండటం, చట్టాన్ని గౌరవించటం ఎంత అవసరమో తెలియజేశారు. నేరాలు, అవినీతి వంటి అక్రమ చర్యల నుండి దూరంగా ఉండి, నైతిక విలువలతో కూడిన జీవితం గడపాలన్నారు. విద్యార్థులు చట్టాలను పాటిస్తూ, సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. ఈ. సాయిబాబా రెడ్డి , వీసీ – అన్నమాచార్య విశ్వవిద్యాలయం, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, చట్టపరమైన బాధ్యతలపై ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం డా. ఎస్. ఎమ్. వీ. నారాయణ ,ప్రిన్సిపాల్ ఏఐటిఎస్ రాజంపేట, డా. ఎం. సుబ్బారావు , డీన్ – స్టూడెంట్స్ అఫైర్స్, అన్ని శాఖల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## జడ్పీహెచ్ హైస్కూల్లో పోషణ్ బి పడాయి బి మూడు రోజుల కార్యక్రమం



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ రైల్వేకోడూరు ప్రాజెక్టు పరిధిలోని ఓబులవారిపల్లి వారి పల్లి మండలంలోని ముక్కావారిపల్లి జడ్పీహెచ్ హై స్కూల్ నందు పోషణ్ బి పడాయి బి మూడు రోజుల కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో నవచేతన అనగా 0-2 పిల్లల యొక్క అభివృద్ధిని గురించి తల్లిదండ్రులకు అంగన్వాడి కార్యకర్త అవగాహన కల్పించడం గురించి ఆదర్శిల గురించి అనగా 3, 6 పిల్లల గురించి అంగన్వాడీ కేంద్రంలో వారికి నిర్వహించే కార్యక్రమాల గురించి దివ్యాంగ్ పిల్లల సంరక్షణ గురించి వారిని గుర్తించి తెలుసుకొని తల్లిదండ్రులకు తెలియజేసి వారిని ఎలా సంరక్షించుకోవాలా అనే విషయాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగినది, తదుపరి మూడు రోజుల యొక్క శిక్షణ కార్యక్రమం గురించి ఆన్లైన్ పరీక్ష విధానం ద్వారా వారి యొక్క సామర్థ్యాన్ని పరీక్షించి సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్ర మంలో సిడిపిఓ టిపి సౌభాగ్యమ్మ ఎసిడిపిఓ , టి సరళాదేవి, సూపర్వైజర్లు సి అనసూయ, ఎం గుణవతి, ఎం నిర్మల కె యశోద అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## కస్తూరిబా గాంధీ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాచిట్వేలి మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో అర్హులైన బాలికల కోసం అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఆ పాఠశాల ప్రిన్సిపల్ తులసి ,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో 20 25-2026సంవత్సరానికి సంబంధించి 6,11 తరగతుల ప్రవేశాల కోసం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని 7,8,9 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు ఈనెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అనాధలు బడి బయట ఉన్న పిల్లలు స్కూల్ మధ్య లో మానేసిన డ్రాప్స్ అవుట్స్, పేద, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ, దారిద్ర రేఖకు దిగువన ఉన్న బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. దరఖాస్తులను హెచ్‌టిటిఎస్, ఏపీ కే జి బి వి, ఏపీసి ఎఫ్ ఎస్ ఐ ఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు కస్తూరిబా గాంధీ పాఠశాలలో అడ్మిషన్లకు ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అడ్మిషన్ల విషయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే. 9642918223, ఈ నెంబర్కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తులసి సూచించారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ నీటి దినోత్సవం




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మసాపేటలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటి ప్రాముఖ్యతను అవగతం చేసుకుని దుర్వినియోగాన్ని అరికట్టాలి అని సూచించారు. వర్షపు నీటిని భద్రపరచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, తక్కువ నీటి విని యోగంతో సాగు చేసుకునే పద్ధతులు,పునరుత్పాదకఇంధన వినియోగం, గ్రీన్ టెక్నాలజీ ఉపయోగిం చడం వంటి చర్యల ద్వారా భూమి, వాయు, జల కాలుష్యాలను తగ్గించవచ్చని ఆయన తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారి కే. రెడ్డయ్య మాట్లాడుతూప్రభుత్వం,పరిశ్రమలు, శాస్త్రవేత్తలు,సామాజికసంస్థలుకలిసి సమాలోచనలతో పనిచేస్తే భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ చిన్న నీటి బిందువుల కలయిక సముద్రం అవుతుందని, కనుక నీటి ప్రతి తుంపరను జాగ్రత్తగా వినియోగించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీటి పొదుపు అవశ్యకతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోకళాశాలప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదిత్యలో ప్రోటోటైప్/ప్రాసెస్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్

– రిసోర్స్ పర్సనుగా వ్యవహరించిన మంజునాథ్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) సహకారంతో శనివారం ప్రోటోటైప్/ప్రాసెస్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్‌పై ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (సీఎస్ఈ),సీఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు ఎఐ అండ్ డీఎస్ నుండి ఫ్యాకల్టీ సభ్యులు మరియు మూడవ సంవత్సరం బీ.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ ఆటోమేషన్ ఆవిష్కరణలపై దృష్టిసారించి, ప్రోటోటైప్‌లు ప్రక్రియలను రూపొందించడంలో మరియు అభివృద్ధి చేయడంలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. సిట్రిక్స్ సిస్టమ్స్‌లో సీనియర్ క్లౌడ్ ఇంజనీర్ డి.మంజునాథ రెడ్డి ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సనుగా వ్యవహరించారు. తన ముఖ్యోపన్యాసంలో శ్రీ మంజునాథ రెడ్డి సాఫ్ట్‌వేర్ అభివృద్ధి సీఐ/సీడీ నిర్వహణలో ఆటోమేషన్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయన విద్యార్థులకు ఓపెన్-సోర్స్ ఆటోమేషన్ సాధనం అయిన అన్సిబుల్‌ను పరిచయం చేసి,వాస్తవ ప్రపంచ దృశ్యాలలో దాని వినియోగాన్ని ప్రదర్శించారు. మూడవ సంవత్సరం బీ.టెక్ సీఎస్ఈ,సీఎస్ఈ(ఎఐ),మరియు ఎఐఅండ్ డీఎస్ విద్యార్థులు వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సీఎస్ఈ (ఎఐ) విభాగాధిపతి డాక్టర్ ఎం.రోషిణి,సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.లక్ష్మయ్య,ఎఐ అండ్ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.మహమ్మద్ షఫీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.రామలిం గారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో ఆవిష్కరణ వ్యవస్థాపకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి వాస్తవ ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయాలని ఆయన ప్రోత్సహించారు. ఈ వర్క్‌షాప్ భారీ విజయాన్ని సాధించింది,విద్యార్థులు ప్రోటోటైప్ ప్రాసెస్ డిజైన్‌అభివృద్ధిలో తాజా పోకడలుసాంకేతికతలపైవిలువైన అంతర్దృష్టులను పొందారు. విద్యార్థులకు అభ్యాసం వృద్ధికి అవకాశాలను అందించడానికి భవిష్యత్తులో ఇలాంటి వర్క్‌షాప్‌లుఈవెంట్‌లను నిర్వహించాలని కళాశాల యోచిస్తోంది. డాక్టర్ ఎం.రోషిణి ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది. రిసోర్స్ పర్సన్,విద్యార్థులు అధ్యాపక సభ్యుల చురుకైన భాగస్వామ్యం మద్దతుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

పేదలకు సేవ చేయడమే మా లక్ష్యం - వైద్యుడు వెంకటరమణ





**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లె గ్రామంలో రమాదేవి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల బృందం శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త పల్లె .బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో వైద్యులు ఆ గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రముఖ వైద్యులు, రాజకీయ ప్రముఖులు, సామాజిక సేవకులు ,గ్రామస్తులు వైద్య శిబిరం విజయవంతం అయ్యేందుకు సహకరించారు. రమాదేవి హాస్పిటల్ నుండి ప్రముఖ వైద్యుడు వెంకటరమణ శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెటిక్, డయాబెటిస్ ,న్యూరాలజీ, లాప్రోస్కోపిక్ తదితర వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య చికిత్సలు నిర్వహించి ఆరోగ్య సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వైద్యుడు వెంకటరమణ ప్రజలతో మాట్లాడుతూ రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు తాము సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన కారణమన్నారు. ఆరోగ్యం పైన ఆహార అలవాట్ల పైన తగు సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుం దన్నారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు తమవంతుగావైద్య రంగంలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు వైద్యశిబిరంలోగ్రామస్తులు వైద్యున్ని ఘనంగా సత్కరించారు. ఉదయం 10 గంటల నుంచి వైద్య శిబిరంలో వ్యాధిగ్రస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు అందించుకొని వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంజరిగింది. కార్యక్రమంలోగ్రామస్తులువీఆర్వోమనీ ,శ్యామలా దేవి, లోకేశ్వరి, రాజేష్, కట్టా. విశ్వనాథ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించాలి




**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువులోని స్థానిక రైల్వే గేటు వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయము నందు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మంచాల హరికుమార్ అధ్యక్షతన డప్పు కళాకారుల సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం ఒక సమాచారం ప్రజలకు తెలియాలంటే మొట్టమొదటిగా డప్పు కళాకారుడికి చెప్పి చాటింపువేయించి ప్రజలకు తెలియజేసేవారు. అంటే మొట్టమొదటిగా సమాచారం దళితుడికి అందిన తర్వాతే ప్రజలకు తెలిసేది అని అన్నారు. డప్పు కళాకారుడు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారది అని అన్నారు. డప్పు కళాకారులకు కోసం అని కొంతమేర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ అవి దళితులకు గానీ డప్పు కళాకారులకు గాని ఉపయోగం లేకుండా ఈ నిధులను అగ్రవర్ణాల వారి కోసం ప్రభుత్వాలు ఉపయోగిస్తున్నాయి అని అన్నారు. అయితే డప్పు కళాకారులకు రావాల్సినటువంటి డప్పులు గానీ, గజ్జలు గాని, డ్రెస్సులు గాని వీటిని ఏ ఒక్కచోట ఇచ్చినటువంటి సందర్భాలే లేవు అని ఆయన అన్నారు. కనుక ప్రభుత్వం ఇకనైనా 18 సంవత్సరాలు పైబడిన డప్పు కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వారికి రావాల్సినటువంటి డప్పులు, గజ్జలు, డ్రెస్సులు మరియు మూడు సెంట్లు ఇంటి స్థలాలు వ్యవసాయానికి యోగ్యమైన వ్యవసాయ భూమిని కేటాయించాలని, పెంచిన ధరలకు అనుగుణంగా డప్పు కళాకారులకు 7000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డప్పు కళాకారులతో నిరసన కార్యక్రమాలు చేపట్టి వారికి రావలసినటువంటి హక్కులను సాధించుకోగలమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి అంజనప్ప డిహెచ్పిఎస్ నాయకులు రెడ్డప్ప ఎండపల్లి వెంకటరమణ నాయుడు, బిఎస్పి పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు సోమశేఖర్ డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా స్ఫూర్తితో హెల్పింగ్ మైండ్స్ సేవలు

- అబూబక్కర్ సిద్ధిఖ్ ఆధ్వర్యంలో నిర్విరామ సేవాకార్యక్రమాలు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మదర్ థెరిస్సా స్ఫూర్తితో హెల్పింగ్ మైండ్స్ సంస్థ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది.కాండ్లమడుగు క్రాస్ వద్ద అనాధ వృద్ధుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్ళిపోయింది.ఆ వృద్ధుడు అక్కడిక్కడే చనిపోవడంతో అతని వివరాలు కోసం బి.కొత్తకోట పోలీస్ శాఖవారుఅతనిమృతదేహాన్ని మదనపల్లి బోధన ఆసుపత్రి మార్చురీలో ఉంచారు.అతని కుటుంబ సంబంధికులు ఎవరు ముందుకు రాకపోవడంతో హెల్పింగ్ మైండ్స్ బృందానికి సమాచారం అందిం చగా,అతని దహన సంస్కరాలు హిందుసాంప్రదాయ బద్ధంగా,హిందు స్మశాన వాటికలో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరు లేని వారికి తమ సంస్థ ముందుకు వచ్చి అనాధ మృతదేహాలను వారివారి మత సాంప్రదాయబద్దంగా తమ సంస్థ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గతంలో కరోనా విపత్కర పరిస్థితుల్లో 917 కరోనా మృతదేహాల అంత్యక్రియలు, వందలాది అనాథ మృతదేహాల అంత్యక్రియలు,ఫుడ్ బ్యాంక్,సానిటరీ ప్యాడ్ బ్యాంక్, ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్,రక్తదాన శిబిరాలు,క్యాన్సర్ భాదితులకు ఉచితంగా విగ్గులు పంపిణీ ఇలా పలు సేవలను హెల్పింగ్ మైండ్స్ బృందం అందజేస్తోంది.ఈ కార్యక్రమంలో బి.కొత్త కోట పోలీస్ శాఖ సిబ్బంది రామాంజులు,యుగంధర్, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు జాఫర్,కిరణ్,చైతు,సాంబ పాల్గొన్నారు.

# ముగిసిన పోషణ భి పడాయి భి శిక్షణ తరగతులు



**రామాపురం మేజర్ న్యూస్:** మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటుఅంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం మూడవ రోజుతో ముగిశాయి ఈ శిక్షణ తరగతుల్లో గర్భవ తులు బాలింతలు పిల్లల పెరుగుదలకు కావాల్సిన పోషకాలు కలిగిన ఆహారంతో పాటు 0బి3లోపు పిల్లలకు పిల్లలకు అందించిన నవ చతన్ 3బి6 లోపు పిల్లలకు అందించవలసిన విద్యా ఆధార్ శీలా బాలింతలలో రక్తహీనత పిల్లలలో ఎత్తుకు తగ్గట్టు బరువు తక్కువ ఉన్న వారి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రోత్ మానిటరింగ్ తదితర అంశాలు శిక్షణ తరగతుల్లో తెలుసుకున్న5అంశాలనుఅంగన్వాడి కేంద్రాలలో అమలుపరిచి మహిళా శిశు సంక్షేమ శాఖకు మంచి పేరు తేవాలి ఈ మూడు రోజుల శిక్షణ తరగతులకు రిసోర్సన్ పర్సన్ గా ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మజ రాణి హుస్సేనమ్మ సుజాత రెడ్డి వ్యవహరించారు

# అంగన్వాడీ కార్యకర్తలకు ముగిసిన శిక్షణకార్యక్రమం



**కలికిరి మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో వాల్మీకిపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కలికిరి మండలంలో ఎం ఆర్ సి భవనము నందు పోషణ్ బి పడాయి బి అనే కార్యక్రమం పైన అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులు శిక్షణ నిర్వహించడం జరిగింది. చివరి రోజు పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో అంగవైకల్యం ఉన్న పిల్లలను ఏ విధంగా గుర్తించి,వారిని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలు అంగన్వాడీటీచర్స్‌కు శిక్షణ ఇవ్వడమయింది. ఈ శిక్షణా కార్యక్రమము శనివారం పూర్తి చేయడం జరిగింది. శిక్షణకు వచ్చిన మొదటి రోజు అంగన్వాడీ టీచర్స్‌కి ఫ్రీ టెస్ట్ నిర్వహించి, చివరి రోజు పోస్టు టెస్ట్ నిర్వహించి, వారికి శిక్షణ తర్వాత వారి సామర్థ్యాన్ని గుర్తించే విధంగా ఈ టెస్ట్ నిర్వహించడమయినది. ఈటెస్ట్ఆన్లైన్‌టెస్ట్ కాబట్టి వారికి వారిమొబైల్‌నందు టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికిఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఆర్ అరుంధతి,రెడ్డి సర్తాజ్, మండలంలోనిఅంగన్వాడీటీచర్స్ పాల్గొన్నారు.

# వాహనాలకు సరైన రికార్డు లేకుంటే చర్యలు తప్పవు

కడప డీఎస్పీ ఏ వెంకటేశ్వర్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట చెక్ పోస్ట్ వద్ద శనివారం సాయంత్రం కడప డిఎస్పి, ఏ వెంకటేశ్వర్లు వాహనదారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని వాహనాలకు సరైన రికార్డులు లేకుంటే చర్యలు తప్పవని అతివేగం ప్రమాదకరమని ఆయన సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి, వాహనాలు వేగం తగ్గించి వెళ్లాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు అవగాహన కల్పించామని అన్నారు. కార్యక్రమంలోఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్,టీ బాబు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ షాపులపై విజిలెన్స్ ఆకస్మిక దాడులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని షాపులపై విజిలెన్స్, ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మదనపల్లిలో విస్తృత దాడులు నిర్వహిం చారు.డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలోని బృందం మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొన్ని షాపుల్లో మందుల కొనుగోలు, అమ్మకాల మధ్య తేడాను తనిఖీల్లో గుర్తిం చామన్నారు. ఈ మేరకు ఆయా షాపుల నిర్వాహకులకు నోటీసులు జారీ చేశామ న్నారు. మందుల షాపు నిర్వాహకులుడాక్టర్లప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించ కూడద న్నారు. నిబంధనలను అతిక్రమిస్తేకఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. అమ్మకాలు జరిగిన వెంటనే వాటిని వన్ అండ్ వన్ రిజిస్టరులో తప్పక నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి మందులు విక్రయిస్తున్నట్లు తెలిస్తేసమాచారంఇవ్వాలని,తద్వారా చట్టపంమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ముర్రు పాలు బిడ్డకు సంజీవిని లాంటిది



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంకేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు అంగన్వాడీ కార్యకర్తలకు 20 - 3 - 2025 నుండి 22 - 3 - 2025 వరకు నిర్వహించవలసిన మూడు రోజుల పోషణ భీ పడాయి బీ శిక్షణ కార్యక్రమంలో ఈరోజు చివరి రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే మొదటిగా ఇచ్చే మర్రిపాలు సంజీవిని లాగా ఔషధాలు ఎక్కువగా ఉంటాయని ఆమె అన్నారు ఆ తర్వాత కూడా తల్లి పాలు ఇస్తే వచ్చే ప్రయోజనాలు గురించి తల్లులకు తెలియజేయాలని స్థూల , సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి పోషకాహార లోపం వచ్చినప్పుడు వాటి నుంచి ఎలా బయటపడాలనే దానిపై తల్లులకు అవగాహన కల్పించాలని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రీస్కూల్ పిల్లలకు పౌష్టికాహారం అందించుట, పరిశుభ్రత, క్రమశిక్షణ గురించి వారికి తెలపాలని ప్రతినెల వారి బరువులు ఎత్తులు పరిశీలించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ విజయ్ కుమారి విశాలాక్షి సురేఖ రాణి పాల్గొన్నారు

## క్రికెట్ బెట్టింగ్ పాల్పడితే కఠిన చర్యలు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని యస్ఐ రవీంద్రబాబు శనివారం తెలిపారుఅనంతరం మాట్లా డుతూ ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని లక్కిరెడ్డి పల్లి యస్ఐ రవీంద్ర బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు రాయచోటి డిఎస్పి క్రిష్ణ మోహన్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు వారు తెలిపారు.. వారు అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు..బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.. ప్రత్యేక బృందం తో పాటు తాను తమ సిబ్బందిలు కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హెూటల్స్ లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు..తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని వారు తెలిపారు.

## నీటిని అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం...

టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని వేపూరుకోట గ్రామం బత్తులపురం గ్రామ సమీపంలో శనివారం తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పంటల సంజీవని సేద్యపు నీటి కుంటలు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని నీటి కుంటల తవ్వకం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలమే జీవనాధారం. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం ప్రారంభ మైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవి ష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులుకూడా రానున్నాయనడంలో ఆశ్చర్య మేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. అంతే గాక నీటి విలువను తెలియజేస్తూ భావితరా లకు తాగు, సాగునీరు లభ్యంగా ఉండే విధంగాఅవగాహన కార్యక్రమాలను రూపొం దిస్తారు. ఇక ఈ ఏడాది వరల్డ్ వాటర్ డే విషయానికొస్తే..'ప్రజలకునీరు, దాని విలువ, ఆ వనరును మనం ఎలా సంరక్షిం చుకో గలం'అనిఅన్నారు.కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## చేతివృత్తుల వారికి ఆదరణ-3 పథకం అవగాహన సదస్సు

- హాజరైన కడప,అన్నమయ్య జిల్లాల ఈడీ జైసింహా,ఓర్సు వీర భాస్కర్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చేతివృత్తుల వారికి ఆదరణ-3 పథకం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కడప,అన్నమయ్య జిల్లా ఇంఛార్జ్ జైసింహా ఈడి హాజరై మాట్లాడుతు బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కులవృత్తుల పనిముట్లు కోసం కులసంఘాల దగ్గర చేతివృత్తుల పనిముట్లు గురించి వాటి విలువ ఇప్పుడు వాడుతున్నటువంటి పనిముట్లు అడ్వాన్స్ టెక్నాలజీ వాటి పనితనం గురించి ప్రతి ఒక్కరి దగ్గర సమాచారం వాటి పనితీరు గురించి వివరించారు.రాయచోటి ఎంపీడిఓ కార్యాలయం సోమవారం జరిగిన ఉమ్మడి జిల్లా అన్నమయ్య జిల్లా ఈడీ జైసింహా జిల్లాలోని బిసి కులాలు,కులవృత్తులు,చేతివృత్తులకు చెందిన సంఘం నాయకులు వారికి ఆదరణ -3 పథకం క్రింద వారి వృత్తికి అవసరమైన ఆదునిక పనిముట్లు కొరకు సలహాలు,సూచనలు సమావేశం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,బిసి,కార్పోరేషన్,కడప కార్యలయంలోని నాయిబ్రహ్మణులు, రజకులు వడ్డెర,చేనేత,స్వర్ణకారులు,వడ్రంగి,పాలు వ్యాపారం,కల్లుగీత, కుమ్మరి,మేదర,వాల్మీకి,బోయ,కృష్ణ బలిజ,పూసలు వారు,సగర ఉప్పర,శిల్పి,కరెంటు పని చేసే వారు,ప్లంబింగ్ చేసేవారు మొదలగు బిసి కులాలకు చెందిన వారు ఇంకా ఎవరైనా పై తెలిపిన సమావేశం హాజరైనావారిపలు వృత్తికి కావలసిన ఆదునిక పనిముట్లు కులవృత్తుల పేరుతో చెప్పి మీరు పలానా అని తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ కేవలం పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నటువంటి కూటమి ప్రభుత్వ వైఖరి మారాలని,అన్ని రంగాల్లో బీసీలకు కూడా సమాన వాటా ఇవ్వాలని,అంతేగాని రిజర్వే షన్ పక్కనపెట్టి కులగణన చేయకుండా కేవలం బీసీలను ప్రసన్నం చేసుకునేందుకు పనిముట్లు అని సాకుచెప్పి వాటిలో కూడా నాణ్య తలేని పనిముట్లు అందజేస్తూ కోట్ల రూపాయలు ధనాన్ని నిర్వీర్యం చేస్తున్నటువంటిఅధికారయంత్రాంగం, కాంట్రాక్టర్లపై కూట మి ప్రభుత్వం దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని కులసంఘం నాయకులు,చేతివృత్తులు వారు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాచుపల్లెలో గంగమ్మ జాతర



**సిద్ధవటం మేజర్‌న్యూస్:** మండలంలోని మాచు పల్లి గ్రామం శాంతినగర్, ఉక్కాయ పల్లె, మాచుపల్లి గ్రామాల్లో నేడు ఆదివారం గంగమ్మ అమ్మవారి జాతర మహెూత్సవానికి గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారుదర్శనానికి వచ్చే భక్తులకు మంచినీటి వసతి, చలవ పందిళ్లు అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు అమ్మవారికి గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బోనాలు సమర్పిస్తారని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు

## న్యాయవాదుల సంఘానికి నామినేషన్ల ప్రక్రియ పూర్తి

7 పోస్టులకు 17 నామినేషన్లు - ఎన్నికల అధికారి రాజ్ కుమార్ రాజు ప్రకటన

**రాయచోటి ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు రాయచోటి బార్ అసోసియేషన్ 2025 - 26 సంవత్సరానికి కార్యవర్గం ఎన్ను కోవడానికి ఈనెల 29న జరగబోయే ఎన్నికలకు గాను శనివారం సాయంత్రం నాలుగు గంటలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయినట్లు ఎన్నికల అధికారి కే.రాజ్ కుమార్ రాజు ప్రకటించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గంలో ఎన్నికల ద్వారా 7 మందిని ఎన్నుకోవలసి ఉండగా ఏడు పోస్టులకు గాను 17 నామినేషన్లు దాఖలై నట్లు ఆయన ప్రకటించారు. అధ్యక్ష పదవికి గాను ఎన్.ప్రభాకర్ రెడ్డి, వై రమేష్ రెడ్డి ఉపాధ్యక్ష పదవికి గాను యు. ధనుంజయ్ కుమార్,టి.ఈశ్వర్, ఎం.ఎల్. రామ చంద్రారెడ్డి, వై రామ్మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శికి పి.రెడ్డి భాష, పి శ్రీనివాసులు సహాయ కార్యదర్శులుగా నాగ ముని, ఎం ఎం వి రమణ, రామ్ కుమార్ ట్రెజరర్‌గా ఆదిరెడ్డినాయక్‌నాగరాజా స్పోర్ట్స్ సెక్రటరీగా వి సిద్దయ్య కే బాలచంద్ర లైబ్రరీ సెక్రెటరీగా టీవీరమణరామకుమార్‌నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.



## విశ్వం కళాశాలలో ముగిసిన ఏపీఎస్ఎస్ డిసి ట్రైనింగ్ ప్రోగ్రాం





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం, అంగళ్లు సమీపంలోగలవిశ్వంఇంజనీరింగ్‌కాలేజీనందుఏపీస్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ఆధ్వర్యంలోఇంజనీరింగ్‌చదువుతున్న ఈఈఈ ,ఈసీఈ విద్యార్థులకు ఒక వారం రోజులపాటు నిర్వహించిన ట్రైనింగ్ శనివా రం ముగిసింది.ఇందులో భాగంగా ఈఈఈ విద్యార్థులకు ఇండస్ట్రి యల్ ఆటోమేషన్ విత్ పిఎల్సి మరియు ఈసీ విద్యార్థులకు ఎంబిడేడ్ సిస్టమ్స్ పై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఎస్డిసి నుంచి ఈఈఈ విభాగంలో కులదీప్ మరియు ఈసీఈ విభాగంలో ఉమామహేశ్వర రావు పాల్గొని విద్యార్థులకు నైపుణ్యాభి వృద్ధి పెంపొం దించు కొనుటకు ఒక వారం రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఇండస్ట్రీకి కావలసిన స్కిల్స్‌ను ఇక్కడ ప్రాక్టీస్ చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలియజేశారు.ఈకార్యక్రమంవిద్యా ర్థులకు ఎంతగానో ఉపయోగపడిందనిఈఈఈ,ఈసీఈవిభాగాల అధిపతులు డాక్టర్ ఎస్.సిం గోటియన్ డాక్టర్ బి.డి వెంకట రమణారెడ్డి తెలియ జేశారు. ఈకార్యక్రమండీన్ఐక్యుఏసిడాక్టర్ బి.సురేష్ బాబు ఏర్పాటు చేశారు. ఇలాంటికార్యక్రమాలుప్రతివిభాగము నందు ఉన్న విద్యార్థులం దరికీ జరగాలని వాటిని ఏపీఎస్ఎస్డిసి ద్వారా జరపాలని విద్యార్థులం దరూ ఈ సదవకాశాన్ని ఉపయోగిం చుకొని, విద్యా ర్థులు ఉజ్వలభవి ష్యత్తు కుపాటలువేసుకోవాలనికాలేజ్‌చైర్మన్‌ఎం.ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు.

# కుక్క దాడిలో గాయపడ్డ జింక



**నందలూరు మేజర్ న్యూస్:** మండలంలోని జాతీయ రహదారి చెయ్యరు నది అనుకుని ఉన్న వరి పొలాలలో అడవి నుండి దారి తప్పిన జింక రావడంతో అక్కడ ఉన్నటువంటి కుక్కలు ఆ జింకపై దాడి చేయడం జరిగింది. దాని గమనించిన గ్రామస్తులు కుక్కలను అంతరిమి గాయాలు అయిన జింకను చూసి నందలూరు పోలీస్ వారికి మరియు రాజంపేట అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడం అక్కడికి వచ్చిన అధికారులు పరిశీలించి గాయాలైన జింకను అక్కడ నుండి తరలించడం జరిగింది. మంచినీటి కోసం అడవి నుండి గ్రామాల్లోనికి వచ్చి ఉంటుందని అటవి శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి కి చెందిన అహ్మద్ అలీ (బడే), తిమ్మయ్య పవన్ కుమార్ కొండయ్య నంద కుమార్ షమీవుల ఉన్నారు.

# కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి పట్ల కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

- జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు
- అశ్రునయనాల మధ్య స్వగ్రామం ఆమూరువాండ్లపల్లెలో ముకుందర అంతిమయాత్ర



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో శుక్రవారం విధులు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో బొమ్మన బోయిన ముకుందర, పిసి, 1518, వయసు 41 సంవత్సరాలు, 2009 బ్యాచ్ కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ , కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొం దడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్వగ్రామం ఆమూరువాండ్లపల్లె లో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు.కానిస్టేబుల్ బొమ్మన బోయిన ముకుందర పార్థివ దేహానికి, వీరబల్లి మండలం స్వగ్రామం ఆమూరువాం డ్లపల్లె లో, జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు, లక్కిరెడ్డిపల్లిసర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.వీ.కొం డారెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ, డి.రవీంద్ర బాబు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు లాంఛనాలతో, ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరపగా, అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. శోక సంద్రంలో ఉన్న "ముకుందర" కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ముకుందర అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నికిఆహుతైన టీడీపీ కార్యకర్త

**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని నల్లగుట్టపల్లె గ్రామం బి సి కాలనికి చెందిన గంప చిన్న సుబ్బయ్య పంట చేనుకు అగ్ని అంటుకున్న సందర్భంలో అగ్గిని ఆర్పే ప్రయత్నంలో అగ్నికిఆహుతై సజీవదహనం అయ్యాడు.శుక్రవారం చిన్న సుబ్బయ్యకు చెందిన పంట చేను వద్ద ఎవరు అకతాయాలు అగ్గి పెట్టగా తన పంట పొలం కాలిపోతుందని అగ్ని ఆర్పడానికి వెళ్లి ఆర్పే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు అగ్నిలో పడి మృతి చెందాడు. శనివారం గొర్రెల కాపరులు చూసి చిన్న సుబ్బయ్య కుటుంబ సభ్యులకు తెలుపగా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా చిన్న సుబ్బయ్య వికతజీవిగా పడి ఉండడాన్ని చూసి శోక సముద్రంలో మునిగిపోయారు. రామాపురం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి వి సుధాకర్ రెడ్డి తెలిపారు.



# టీ దుకాణంలో అకస్మాతుగా పేలిన గ్యాస్ సిలిండర్

- తీవ్రంగా గాయపడిన టీస్టాల్ యజమాని కృష్ణయ్య - సత్వరమే స్పందించిన టిడిపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు ప్రధాన కూడలిలోని ఓ టీదుకాణంలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనలో టీస్టాల్ యజమాని కృష్ణయ్య తీవ్రంగా గాయపడగా దుకాణం ధ్వంసమైంది.విషయం తెలుసుకున్న వెంటనే తెలుగుదేశం పార్టీ అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ హుటాహుటిన సంఘటన జరిగిన టీదుకాణం వద్దకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి కావడంతో ఎక్కడెక్కడి నుంచో బ్రతుకు దెరువు కోసం చిరువ్యాపారులు ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.ఇలాంటి ఘటనలతో ఒక్కసారిగా చుట్టుప్ర క్కలవ్యాపారదుకాణదారులనుభయాందోళనలకుగురిచేస్తున్నా యన్నా రు.ఇటువంటిఘటనలుజరుగుకుండాసంబంధితఅధికారులు తగుచర్య లుతీసుకోవాలనివిజ్ఞప్తిచేశారు.అదేవిధంగాగాయపడ్డ టీస్టాల్ యజ మాని కృష్ణయ్యను మెరుగైన చికిత్స కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు



# ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ అభినందనలు

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**కె.విపల్లి మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై అధ్యయ నానికి నియమించిన ఏక సభ్య కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబినెట్, మరియు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమనిఎం ఎస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కె.వి పల్లి మండలం ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ సందిపోగల రాము, ఎం ఎస్ పి ఇన్చార్జి దొడ్డి వెంకటా చలపతి, కె.వి పల్లి మండలం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకత్వం సమన్వయం తో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ వైకే విశ్వనాథ మాదిగ, విశిష్ట అతిధి లుగా దుద్దు రామకృష్ణ మాదిగలు హాజరై ఎంఆర్‌పిఎస్ , ఎంఎస్‌పి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్ తీర్మానం, మరియు రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మా నానికి అంగీకరించిన మాల,మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం రిజర్వేషన్ ను న్యాయబద్ధంగా కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ ఏ - రెల్లి ఉప కులాల ప్రజలకు 1శాతం, బి గ్రూప్ మాదిగ, ఉప కులాలకు 6.5 శాతం, సి గ్రూప్ మాల, ఉపకులాలకు 7.5 శాతంగా పంచడం జరిగిందన్నారు. ఈ విధానం అంబేద్కర్ స్ఫూర్తి కి నిదర్శనం అని తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అమలు చేయడం హర్షనీయమన్నారు. వర్గీకరణ అమలు అయ్యేంతవరకు అన్ని విభాగాల్లో ఉద్యోగ నియమకాలు నిలుపుదల చేయాలని సూచించారు. అలాగే వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు వెంటనే నిలువుదల చేయాలని కోరారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు తీర్మానం చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీకి, అమిషాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతికి పంపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ నుండి సుదీర్ఘ పోరాటం చేసి మాదిగ, ఉపకులాల ప్రజలను విజయ తీరాలకు చేర్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు, ఎం ఎస్ పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జులు ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ, ఎం ఆర్ పి ఎస్ కె.వి పల్లి మండలం ఇంచార్జ్ సంది పోగుల రాము, ఎంఎస్ పి సీనియర్ నాయకులు కెవీ పల్లి మండల ఇన్చార్జి దొడ్డి వెంకటాచలపతి , ఎం ఈ ఎఫ్ నాయకులు మల్లారపు అంజి, దొడ్డి శ్రీరాములు, సంగీతం రవిశ్వర, అమృతపురి వీరాంజినేయులు, ఆనంద, ఎం ఆర్ పి ఎస్ యువసేన నాయకులు రాజేష్, రెడ్డి కుమార్ నరసింహ, ఎం ఎస్ పి నాయకులు ఆదినారాయణ, వెంకటరమణ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు ప్రణీత్, అంజి, అర్జున, వాల్మీకిపురం మండల అధ్యక్షులు గంతా బాలకృష్ణ, పీలేరు మండలం ఇన్చార్జి చరణ్ కుమార్, రాము, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.



## వందశాతం అక్షరాస్యత సాధించాలి..ఏపీఎం గంగాధర్




**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో 21 పంచాయతీల లో నిరక్షరాస్యులైన వారికి పరీక్షలు నిర్వహించాలని సంఘమిత్రలకు ఏపీఎం గంగాధర్ సూచించారు. శనివారం వెలుగు కార్యాలయంలో సంఘమిత్రలు, వివో సభ్యులతో ఆయన సమీక్ష జరిగి మండలంలో వంద శాతంఅక్షరాస్యతసాధించాలని పిలుపునిచ్చారు. సంఘమిత్రలు చదువురాని వారికి అవగాహన కల్పించు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని వారిలో స్ఫూర్తి నింపి చదువు పట్ల ఆసక్తి కలిగేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం వంద శాతం లక్ష్య సాధనకు సంఘమిత్రలు సహకరించాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, సిసిలు రమణ, కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి మండలంలోని సంఘమిత్రలు, వివో సభ్యులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంపొందించేందుకు ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు తవ్వాలి

### రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం మేజర్‌న్యూస్** : భూగర్భ జలాలు పెంపొందించేందుకు ప్రతి ఇంటిముందు ఇంకుడు గుంతలు తవ్వి వర్షపు నీటిని భూమిలో ఇంకిపోయేటట్లు చూడాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా చిన్నమండెం మండలం, కేశపురం గ్రామంలో చేపట్టిన సేద్యపు నీటి కుంటలు, ఫారం ఫాండ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నీటి వినియోగం పెరుగుతూ భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయన్నారు. ఈ సమస్యను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సేద్యపు నీటి కుంటలు, ఫారం ఫాడ్స్ నిర్మించి భూగర్భ జలాలను పెంపొందించే కార్యక్రమాలను విరివిగా చేపట్టాలన్నారు.ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకొని



వర్షపు నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలలో ఇంకిపోయే విధంగా చూడాలన్నారు. వాగులు వంకలపై చెక్ డ్యాములు నిర్మించి భూగర్భ జలాలు పెంచే కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు.

# మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

### మూల్యాంకన విధుల నుండి మినహాయింపులు ఇవ్వాలి – డీఈఓకు యుటిఎఫ్ వినతి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 3వ తేదీ నుండి రాయచోటి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరగనున్న పదవ తరగతి మూల్యంకన కేంద్రంలో వసతులు కల్పించాలని సమస్యలు ఉన్న ఉపాధ్యాయులను మూల్యాంకన విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారికి విజ్ఞప్తి చేశారు.శనివారం సాయంత్రం రాయచోటిలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డీఈవోను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ జాబీర్ మాట్లాడుతూ వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. మానసిక వైకల్యం గల పిల్లల తల్లి దండ్రులను , జిల్లా కేంద్రం నుండి సుదూర మండలాల ఉపాధ్యాయులు వారి విల్లింగ్ మేరకు మూల్యాంకల విధుల్లో నియమించాలని లేదంటే ఆయా మండలాల ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. మూల్యాంకన విధులు నిర్వహించిన వారికి జాప్యం లేకుండా పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.2023-24 మూల్యాంకన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు రావాల్సిన టి ఏ, డి ఏ మరియు రెమ్యూనరేషన్ బకాయిలు కూడా చెల్లించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డీఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. మూల్యాంకన విధుల పారితోషి కాన్ని వెంటనే చెల్లించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.